# వజ్రపు తునక

ఆనందరావు పట్నాయక్




**ఇండియన్ రైల్వేలో హీరాఖుడ్ ఎక్స్‌ప్రెస్‌కి ఒక గొప్ప చరిత్ర ఉంది. ఒరిస్సాలోని దండకారణ్యంలో ఆదిమజాతుల పుట్టినిల్లుగా విలసిల్లే కొరాపుట్ నుండి బయల్దేరి ఆంధ్రదేశంలోని విద్యల నిలయం విజయనగరం మీదుగా కోస్తా వెంబటి ఓఢ్ర రాజధాని భువనేశ్వర్ చేరుతుంది.** రెండు రాష్ట్రాల మేలు కలయిక, కొండకోనల నుండి సమతల పీఠభూమికి వారధి యీ ట్రెయిన్ ఒక వజ్రపు తునక – ఏ పీస్ ఆఫ్ డైమండ్. అందుకే దీనికి హీరాఖుడ్ అని పేరు. రైల్వే ఇంజనీర్ల అవిరళ కృషి, కోట్లాది రూపాయిలు వెచ్చించిన ప్రజాధనం, ప్రకృతిని తన చెప్పుచేతల్లోకి తెచ్చుకున్న ప్రతిభా పాటవాలు యీ రైలు లైనులో ప్రస్ఫుటమవుతాయి. కొండలని దొలిచి సొరంగాలు నిర్మించి, కొండల్ని కలిపి వంతెనలు కట్టిన యీ కె.ఆర్. లైను మానవుడి మేధస్సుకి ఒక సవాలు.

సూర్యుడు పగలంతా పరిశ్రమించి పడమటింటికి పోతున్నాడు. నిశాదేవి పొందుకోసం ఉవ్విళ్ళూరుతూ వృద్ధభానుడు ఏడు గుర్రాల రథాన్ని అదిలిస్తున్నాడు. సంజెకెంజాయల్లో సంధ్యాదేవికి సందేశాలు పంపిస్తూ వాలిపోయె పొద్దా! నీకు వర్ణాలెందుకే?' అని తనలో తానే పాటలు పాడుకొంటున్నాడు ఇద్దరూ పెళ్ళాల ముద్దుల మొగుడు.

ట్రెయిన్ ఒక స్టేషన్‌లో ఆగింది. పళ్ళు, జొన్నపొత్తులు, తేగలు అమ్మేవాళ్ళు తిరుగుతున్నారు.

'చాయ్ తాగుతావా?" అడిగాడు పోలీసు పెంటయ్యని. తలూపాడు వేడిగా ఉన్న టీని ఎవరైనా ఎత్తుకుపోతారేమో అన్నట్లు అబగా, ఆత్రుతగా తాగాడు పెంటయ్య. పెదాలు

కాలాయి. అయినా లక్ష్యపెట్టలేదు. వేడిగా ఉన్న టీ నిమిషంలో తాగేశాడు. కాళ్ళకు, చేతులకు బేడీలు వేసి ఉన్న పెంటయ్యని అంతా వింతగా చూస్తున్నారు. ఎవరై ఉంటారా అని వాళ్ళలో వాళ్ళు గుసగుసలు పోతున్నారు.

ఈల వేస్తూ ట్రెయిన్ ముందుకు కదిలింది. దూరాన ఒక కోయజంట నడుచుకుంటూ పోతున్నారు. భుజాన కొడుకుని కూచోబెట్టుకొని చేతిలో మూటతో మగవాడు, చంకన పసికూనతో ఆడది పోతున్నారు. ఏనుగెక్కినంత సంబరంలో ఉన్నాడా బుడతడు. తన సంతోషాన్ని చెల్లెలికి చెప్పాలన్న తాపత్రయంతో ఉన్నాడు వాడు. కానీ ఆ పసికందుకి మాటలు రావు, వినిపించుకోదు. తల్లి రొమ్ము చీకుతూ తన్మయంలో ఆరమోడ్పు కన్నులతో ఉంటాదా బుజ్జిది. పెంటయ్యకి తన కుటుంబం గుర్తుకొచ్చింది. మూడేళ్ళ వెనక్కు మళ్ళాయి. జ్ఞాపకాల పుటలు.

❋ ❋ ❋

కొండపాడు చిన్న కుగ్రామం. వంద గడప కూడా ఉండదు. అక్కడికి వెళ్ళేందుకు రోడ్డు లేదు. లైట్లు అంతకన్నా లేవు. అక్కడున్న వాళ్ళంతా గిరిజనులు. వ్యవసాయం వాళ్ళ ప్రధాన వృత్తి. వర్షం మీద ఆధారపడ్డ పంటలు పండితే అదృష్టం. లేకపోతే మామిడి టెంకల గుజ్జు ఉడకేసుకొని తిని, సగం పస్తులతో కాలం వెళ్ళదీస్తుంటారు వాళ్ళంతా. రామన్న, సీతమ్మలకు ప్రతీ సంవత్సరం సంతానం కలగడం, వెంటనే పోవడం జరుగుతుండేది. ఎవరో సలహా ఇస్తే ఈసారి పుట్టిన బిడ్డను చాటలో వేసి పెంటమీద ఉంచేశారు. పెంటయ్య అని నామకరణం చెయ్యడం వాడు బ్రతికి బట్టకట్టడం జరిగింది. ఆ ఊర్లో పేరుకు ఒక స్కూలుంది. నెలకొకసారి జీతాలకి వచ్చే మాస్టారు, సంవత్సరానికి ఒకసారి మామూలు కొచ్చే స్కూలు ఇనస్పెక్టర్‌ని చూడడం వాళ్ళకు మామూలే. చదువు పేర స్కూలుకి రావడం, తోటి పిల్లలను కూడగట్టుకొని పెంటయ్య పొలం గట్లంట తిరగడం, చీట్ల పేకాడ్డం, బీడీలు కాల్చడంలో దిట్ట అనిపించుకున్నాడు. తండ్రి డబ్బులివ్వకపోతే తల్లికి తెలీకుండా ఇంట్లోని చిన్నా చితకా వస్తువులమ్మి తన పబ్బం గడుపుకునేవాడు పెంటయ్య. తాడి చెట్టులా పెరిగాడు కానీ తలిదండ్రుల గుండెల్లో గునపాలు గుచ్చాడు సుపుత్రుడు. తనతోటి వాళ్ళని ఒక ముఠాగా చేసి రోడ్డుకి అడ్డంగా నాటుబళ్ళు నిలిపి వాహనాలని దోచుకోవడం హాబీగా చేసుకున్నాడు. భూస్వాముల పంటను కోసుకోవడం, ఏమని వాళ్ళు అడిగితే అన్నలమని దబాయించడం.. ఇలా సాగుతుండేవి పెంటయ్య కార్యకలాపాలు. చలికాలంలో వేసుకునే మంకీ క్యాప్‌లు ధరించి ఈ

గురుర్దేవో మహేశ్వరః

## మీ సమస్యలకు పరిష్కారాలు

**"వేమనారాధ్యస్వామి"**

*నేను అనుకున్న పనులు అవటం లేదు. నాకు గవర్నమెంటు ఉద్యోగం వస్తుందా? లేదా? నేను ఎప్పుడు జీవితంలో స్థిరపడతాను. నాకు భయంగా ఉంది. ప్రస్తుతం నేను ఒక ప్రైవేట్ జాబ్ చేస్తున్నాను. నాకు నెలకు రూ.3000/- జీతం. నాకు వివాహం చేయాలనుకుంటున్నారు మా పెద్దలు. నాకు ఒక మరదలు ఉన్నది. కానీ మా వివాహంతో 3 వ మేనరికం అవుతుంది. దీనివలన మాకు భవిష్యత్తు ఎలా ఉంటుంది? 3 వ మేనరికం వలన నష్టాలు మరియు లాభాలు ఉన్నాయా? దయచేసి చెప్పగలరు. నా జాతకంలో గవర్నమెంటు జాబ్ ఉన్నదా లేదా? నా జాతకానికి సరిపడా నా పేరు ఉన్నదా లేదా? ఒక వేళ లేకుంటే వివరాలు చెప్పగలరు. మాది బీద కుటుంబం. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ.*

*- డి. సత్యనారాయణ, నల్గొండ*

2006 ఆగస్టు నుంచి గానీ పనులు సానుకూలం అయ్యే అవకాశం లేదు. ఇప్పట్నుంచీ కనీసం మూడు సంవత్సరాలు దాటిన తరువాత జీవితంలో స్థిరత్వం ఏర్పడుతుంది. మేనరికమయినా, ఇల్లరికం అయినా అప్పుడే పెళ్ళయ్యే అవకాశం లేదు.

*మా ఇంటి స్థలం ఫ్లాట్లకి ఇచ్చేటప్పుడు మిద్దెమీద (టెర్రేస్) హక్కు భవిష్యత్ కాలంలో ఫ్లాట్స్ కట్టడానికి 2 శాతం విభజించకుండా స్థలం అట్టేపెట్టుకున్నాను. ఇది బిల్డర్‌కి మాకు మధ్య అగ్రిమెంటులో ఉంది. మిగతా ఫ్లాట్ ఓనర్స్ ఇది చూసుకోక ఇప్పుడు వారి అమ్మకం దస్తావేజులో (సేల్ డీడ్) లేదని తగువులాడుతున్నారు. న్యాయ, ధర్మపరంగాను ఏమి చేయలేక ఇబ్బందులు కలిగిస్తున్నారు.*

*❋ నేను పైన ఫ్లాట్ కట్టగలుగుతానా? మిగతావాళ్ళని ఒప్పించడానికి ఏదైనా సూచన ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.*

*❋ పైన కట్టడం వీలు కాకపోతే మా రెండు ఫ్లాట్స్, టెర్రేస్ రైట్స్‌తో కలిపి నష్టం రాకుండా అమ్మివేడానికి వీలుందా? దానికి సమయం ఎప్పుడు, పై సమస్యలు ఏవైనా స్తోత్రాలు చదువుట వలన సానుకూలపడతాయేయోనని ఆలోచన. ప్రస్తుతం లలితా సహస్రనామాలలో 15-20 నామాలు రోజు పొద్దున్న చదువుతున్నాను.*

*❋ ప్రస్తుతం జీవితంలో గురూపదేశం లభించే అవకాశం ఉన్నదా?*

*❋ ఆధ్యాత్మికంగా వృద్ధి పొందడానికి ఏమి చేయాలి. ప్రస్తుతం మనస్సు నిలకడ లేదు.*

వచ్చే సంవత్సరం 2005 ఏప్రిల్ నుండి, మీ ఫ్లాట్స్ అమ్మకానికి ప్రయత్నిస్తే లాభం కలిగే అవకాశం ఉంది. ఆధ్యాత్మికంగా వృద్ధిపొందాలంటే ఇహ సంబంధమైన వాటి మీద ఆశలు పెంచుకోవడం పూర్తిగా మానేయాలి. నిత్యం ఉదయం ఓ గంట, సాయంత్రం ఓ గంట దైవధ్యానం చేసుకోవాలి. వీలున్నంతమటుకు ప్రతిరోజు మీకిష్టమైన దేవాలయానికి వెళ్ళి దైవదర్శనం చేసుకుంటుండాలి. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోకుండా ఉండాలి.

*ఈ శీర్షికకు ప్రశ్నలను పంపేవారు, తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సమయం, నక్షత్రం, నివసించే ప్రాంతం వివరంగా రాసి ప్రియదత్త సకుటుంబ సచిత్ర వార పత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004. చిరునామాకి పంపండి.*

*- ఎడిటర్*

అసామాజిక కార్యాలు చెయ్యడంతో పోలీసుల దృష్టిలో పడలేదు పెంటయ్య. ఇలా అయితే దార్లోకి రాడని పెళ్ళిచేస్తే బరువు, బాధ్యతలు నెత్తిన పడతాయని తలిదండ్రులు సంబంధాలు వెతకడం మొదలుపెట్ట సాగారు.

పొరుగు గ్రామంగా ఉన్న కొండవలసలో కొండమ్మ చక్కని చుక్క. పెంటయ్య, కొండమ్మ ఒకరినొకరు సంతలో చూసుకున్నారు. మన్మథ బాణాలు వాళ్ళ గుండెల్లో గుచ్చుకున్నాయి. కాని కొండమ్మ తలిదండ్రులకు కొండపాడు సంబంధం ఇసుమంత ఇష్టం లేదు. రోజులు గడుస్తున్నకొద్దీ పెంటయ్య ప్రేమ పెరిగి విరహంగా మారిపోయింది. తమ మిత్రుడు పడుతున్న మధురబాధ తోటివాళ్ళకు జాలి కలిగించింది. కూడబలుక్కొని రాయబారం ఏర్పాటు చేశారు. నీళ్ళకోసం వాగుకు వచ్చిన కొండమ్మని పెంటయ్య బలవంతంగా లాక్కొచ్చాడు. కొండవలస వాసులు కూడా తక్కువేమీ తినలేదు. పెంటయ్యని కొట్టారు, బాణాలు వేశారు. ఆ తతంగం అవుతున్నంతసేపూ కొండమ్మ బుడిబుడి రాగాలు తీస్తుండేది. అది నిజానికి శ్లోకాలు కావు. రాక్షస వివాహంలో ఒక తంతు మాత్రమే. మొత్తం మీద పెంటయ్య ఒక ఇంటివాడయ్యాడు. మేకపోతులు తెగాయి. పీపాల సారా పీకలదాకా తాగారు. పెళ్ళికి తెచ్చిన అప్పులు ఇంకా తీరలేదు. కొడుకు పుట్టుకొచ్చాడు పెంటయ్యకి. పిల్లాడు పుట్టిన తర్వాత పెద్దోళ్ళ కోపతాపాలు దూరమయ్యాయి. రెండవ పురుటికి కన్నవారింటికి వెళ్ళిన కొండమ్మని తన స్నేహితురాలు లచ్చిమి కలిసింది. వాళ్ళిద్దరూ చిన్నప్పటినుండి కలిసి మెలిసి పెరిగారు. వాళ్ళ స్నేహం చూసి ఆ జెంటనే ప్రామాణికంగా చేసేవారు. అసలు సిసలైన మైత్రికి అర్థం కొండమ్మ–లచ్చిమి.

భువనగిరి వద్ద ఇటుకలు తయారుచేసి లచ్చిమి, దాని భర్త భీముడు డబ్బు సంపాదిస్తున్నారు.

కట్టుకోడానికి బట్ట, కడుపు నిండా తిండి, కంటినిండా కునుకుకి నోచుకోలేని కొండమ్మ మొగుడి ప్రవర్తనకి విసుగు చెంది గన్నేరు పప్పు మింగబోయింది. "మానవ జీవితంలో ఎదురయ్యే ప్రతీ ప్రమాదాన్ని బలంగా చేతిలోకి తీసుకొని సుఖం కింద మార్చుకొని బతకాలి. జీవించడం చేతకాక ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించడం కన్నా నీచాతినీచమైన పిరికి పంద తనం మరొకటి లేదని" బోధించింది లచ్చిమి. "నీవు ఒడ్డున ఉండి మాట్లాడుతున్నావు. నాలాగా నిండా మునిగితే తెలుస్తుంది" అంది కొండమ్మ. లచ్చిమికి అంతా తెలుసు. "భువనగిరి వచ్చేయమంది" కొండమ్మ దంపతులను. "బిడ్డ ఇంకా కళ్ళు తెరవలేదు నేనిప్పుడప్పుడే రాలేనని," అసహాయత ప్రకటించింది కొండమ్మ. "ముందు నీ పెనిమిటిని భువనగిరి మాతో పంపు. నీవు మాత్రం ఆత్మహత్య చేసుకోనని మాట ఇవ్వు" అని లచ్చిమి కోరింది. తాళిబొట్టు తాకట్టు పెట్టి కొండమ్మ మగాడిని సాగనంపింది.

* * *

రాత్రి తొమ్మిదయింది. రాయగడ స్టేషను వచ్చింది. హాకర్ల కేకలతో, సోడియం వేపరు లైటు కాంతులతో స్టేషను పెళ్ళి ఇల్లులా కళకళ్ళాడుతోంది.

'భోజనం చెయ్' అని బేడీలు విప్పాడు పోలీసు. పెంటయ్య కాకమీదున్నాడు. గబగబా అన్నం తింటుంటే పొలమారాడు. నీళ్ళు తాగి నెమ్మదిగా తినసాగాడు. గార్డు పచ్చ లాంత రూపి విజిల్ వేశాడు. హీరాఖుడ్ ఎక్స్‌ప్రెస్ మాత్రం నీళ్ళు నింపుకొని కదిలింది. చక్రాల సవ్వడి తల్లి పాడిన జోలపాటలా ఉంది. ప్రయాణీకులు మంత్రించినట్లు నిద్రకు జోగుతున్నారు. పెంటయ్యకు మాత్రం నిద్ర రావడం లేదు. ఆలోచనల హారంలో ఒక్కొక్క పూస కదులుతున్నాయి.

* * *

భువనగిరిలో వారం రోజులు గడిచేసరికి పెంటయ్యకు మోహం మొత్తింది. ఇప్పసారా తప్ప తాగడం, మూడుముక్కలాడ్డం లేని ఆ జీవితం నిరర్థకమనిపించింది. భీముడికి తను తిరిగి పల్లెకు వెళ్ళిపోతానని చెప్పాడు. ఎందుకని అడిగాడు మిత్రుడు. తనక్కడ ఇమడలేనని, పల్లెలో వ్యవసాయం చేస్తానన్నాడు. అందుకు ధనసహాయం కావాలన్నాడు. చూద్దాం అని దాటవేశాడు భీముడు. మర్నాడు, ఆ మర్నాడు పెంటయ్య డబ్బుకోసం వత్తిడి తెచ్చాడు. ఇదంతా చూస్తున్న లచ్చిమి ససేమిరా అంది. అప్పటికే పదిరోజులైంది కల్లు తాగి. నాలిక మెలికలు తిరిగిపోతోంది. తన దగ్గర మిగిలున్న డబ్బుతో మందు కొట్టేసి



## విఘ్నేశ్వరాభివందనం

దేవతలు నీకొసంగె గణాధిపత్యం
లభించె నీకు శంకరుని అనుగ్రహం!
పార్వతీ మాతకు నీవు ప్రియ పుత్ర రత్నం
వ్యాసమహర్షికి నీవు ప్రథమశిష్యగణం!!
ఏ శుభకార్యారంభానికైనా ముందు నిన్నే పూజింతుము
సర్వపాపహరణములకు నీవే మాకు శరణ్యం!
అనాదిగా నీ వ్రత విధానం మాకు సదా శిరోధార్యం
ఆశీస్సులకై నిరీక్షించె నీ భక్తజన సందోహం!!
గణపతి నవరాత్రి వేడుకలు మాకు ఆనందదాయకం
గణపతి హోమం విశ్వశాంతి దివ్యసోపానం!
గజాసుర సంహారం శమంతకమణి కథాశ్రవణం
నీలాపనిందల పరిహారానికి అవి ప్రబల నిదర్శనం!!
సర్వకార్యసిద్ధికై నీ పూజలు మాకు శ్రేయోదాయకం
అందుకో విఘ్నేశ్వరా! మా హృదయాభినందనం!
నీ పాద చరణారవిందములే మాకు పెన్నిధి
నీ దేవాలయ ప్రాంగణమే మాకు సన్నిధి!!

- తంగెళ్ళ పాండురంగశర్మ

వచ్చాడు. మద్యం పడ్డ తర్వాత మాంసం లేకపోతే పెంటయ్యకు కోపం వస్తుంది. కోపం వచ్చిందంటే చాలు పెంటయ్యలోని మరో మనిషి మేల్కొంటాడు. ఆ మరో మనిషి వంటింటిలోకి వెళ్ళి చూస్తే కూరలు కొసుకునే చాకు దొరికింది. దానితో భీముడిని, లచ్చిమి మెడ పరపరా కోశాడు. లచ్చిమి పక్కన పడుకున్న మూడేళ్ళ చిన్నారిని కూడా వదల్లేదు ఆ నరరూప రాక్షసుడు. రేకుపెట్టె తాళం విరగ్గొట్టి బంగారం, నగదు పట్టుకొని ఉడాయించాడు.

భళ్ళున తెల్లారింది. అక్కడి హత్యలు జిల్లాను ఒక కుదుపు కుదిపేశాయి. ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి నిందితుడ్ని అరెస్టు చేశాడు. కేసు నడిచింది. కింద కోర్టు, సెషన్సు, హైకోర్టు పెంటయ్యకు ఉరిశిక్ష ఖాయం చేశాయి. పెంటయ్య సుప్రీం కోర్టుకి అప్పీలు చేసుకున్నాడు. దేశంలో అత్యుత్తమ న్యాయస్థానం సమగ్ర పరిశీలన జరిపి ఉరిశిక్షకు మించి మరో కఠినశిక్ష లేనందున కసాయి పెంటయ్యను మరణ శిక్ష ఖరారు చేసింది. ఉరిశిక్ష అమలు పరచాలంటే సెంట్రల్ జైలుకి పంపాలి. పెంటయ్యని పోలీసులు బెర్హంపూర్ తీసుకొని పోతున్నారు.


బెర్హంపూర్ సెంట్రల్ జెయిలుకి ఒక హిస్టరీ ఉంది. బ్రిటిషు పాలనలో మద్రాసు ప్రెసిడెన్సీలో మద్రాసు, ఆంధ్ర, ఒరియా రాష్ట్రాలు ఉమ్మడిగా ఉండేవి. స్వాతంత్ర్యానంతరం, ఆంధ్ర రాష్ట్రావతరణ జరిగినప్పుడు బెర్హంపూర్ ఆంధ్రాలో విలీనం కావాల్సి ఉండేది.కానీ అప్పటికి ఉత్తర రాష్ట్రంలో సెంట్రల్ జెయిలు లేకపోవడం, కేవలం బెర్హంపూర్‌లో ఒకే ఒక సెంట్రల్ జెయిలు ఉందని ప్రతిపాదన మీద ఆంధ్రరాష్ట్రంలో కలియలేదు. ఈ బెయిలులో ప్రతీ రాయి ఒక కథ చెప్తాయి. "ఇంక్విలాబ్ జిందాబాద్" అన్న మాట సన్నగా వినపడుతోంది. ఎందరో విప్లవ వీరుల్ని ఉరితీశారు. అర్ధరాత్రి స్వరాజ్యం వచ్చింది. ఇంకా తెల్లవారలేదు. దేశం సుభిక్షంగా ఉంది. అన్నిచోట్లా శాంతి నెలకొంది. ఎక్కడా అత్యాచారాలు, అక్రమాలు జరగడం లేదు. అక్కడ మరి ఉరిశిక్ష అమలు కాలేదు.

ఇప్పుడు ఉరమని పిడుగులా పెంటయ్య వచ్చి పడ్డాడు. నెలాఖరులోగా ఉరి తియ్యాలి. ఉరి కొయ్య, ఉరి తీసేవాడు, ఉక్కు ప్లేటుని తప్పించే లీవరు ఏవీ సరిగా లేవు. అన్నిటికన్నా ముఖ్యం ఉరి తీసే తలారి లేడు. యంత్రాంగం కదిలింది. పొరుగున ఉన్న మధ్యప్రదేశ్‌ని సంప్రదించి తలారిని పంపమని ప్రాథేయపడింది. వాళ్ళు చూస్తాం అన్నారు. కానీ ఖచ్చితమైన హామీ ఇవ్వలేదు. ఉరికొయ్యని బాగుచెయ్యాలి. ఉరితాడుకి వెన్న రాసి జర్రున జారేటట్టు చెయ్యాలి. లీవరు లాగిన వెంటనే ఖైదీ నిలబడున్న ఇనుప పళ్ళెం రెండుగా చీలి, ఉరి తియ్యబడ్డ వ్యక్తి వేలాడతాడు. తాడు బిగుసుకుపోతుంది. ఖైదీ గిలగిల్లాడుకొని చస్తాడు. ఇవన్నీ బరువైన గడ్డిబొమ్మని పెట్టి రిహార్సల్స్ చెయ్యాలి. తలారి ఉంటేనే ఇవన్నీ సాధ్యం. ఆ తలారి వచ్చేదెన్నడు? నెలాఖరు రోజులు దగ్గరపడుతున్నాయి. అన్న తారీఖుకి ఉరిశిక్ష అమలు కాకపోతే సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతుంది. ఎవరైనా కౌంటర్ చేస్తే ఎన్‌కౌంటరు చెయ్యడం పాలనా ప్రభుత్వానికి మామూలే. కానీ వ్యవహారం సుప్రీం కోర్టుతో మరి.

❋ ❋ ❋

హీరాఖుడ్ ఎక్స్‌ప్రెస్ జనంతో కిటకిట్లాడుతోంది. జనరల్ కంపార్టుమెంటులోనికి పెంటయ్యని ఎక్కించారు పోలీసులు. ట్రెయిన్ కదిలి స్పీడు పుంచుకొంది. గుట్టలు, చెట్లు వెనక్కు నెట్టుకొంటూ ఎక్స్‌ప్రెస్ తుపాకీ గుండులా దుసుకుపోతోంది. పెంటయ్య వేలు చూపించాడు. పోలీసు బేడీలు విప్పాడు. టాయ్‌లెట్ లోకి వెళ్ళాడు. ట్రాకు మీద గ్యాంగు కూలీలు పనిచేస్తున్నారు. ట్రెయిన్ నెమ్మదిగా పోతోంది. పెంటయ్య లఘుశంక తీర్చుకొని బయటకు వచ్చాడు. కంపార్టుమెంటులో ఖాళీ లేకుండా జనం.. జనం. పోలీసులెవ్వరూ కానరాలేదు. ఇదే అదననుకొని ద్వారం దగ్గరకు వచ్చి కిందకు దూకాడు. అప్పటికే ట్రెయిన్ వేగం పుంజుకొని బ్రిడ్జిమీదుగా పోతోంది. పెంటయ్య తల బ్రిడ్జి దూలానికి తగిలి కపాలమోక్షం కలిగింది. వజ్రపుతునక కేవలం అందానికి, ఆడంబరానికి కాదు అవసరమయితే ప్రాణం తీస్తుంది. హీరాఖుడ్ ఎక్స్‌ప్రెస్ నిర్లక్ష్యంగా దూసుకుపోతోంది.

మర్నాడు అన్ని న్యూస్ పేపర్సులో వార్త. రాష్ట్రపతి, పెంటయ్యకు క్షమాభిక్ష ప్రసాదించారు. ఉరిశిక్షను రద్దుచేసి యావజ్జీవ కారాగారశిక్షగా మార్చారన్న వార్త జెయిలు అధికారులకి ఆనందం కలిగించింది. ❋



## ఎంత ప్రేమో...! కాదు కాదు ఎంత అభిమానమో!

డేవిడ్ థావన్ నిర్మిస్తున్న సినిమాలో హీరో హీరోయిన్లుగా చేస్తున్న సల్మాన్‌ఖాన్, కత్రీనాకైఫ్, సుస్మితాసేన్‌ల అచ్చటా ముచ్చటా చూసి యూనిట్ అంతా ముక్కున వేలేసుకుంటోందట! ఇద్దరు హీరోయిన్ల ఆహారం విషయంలో సల్మాన్ తెగ శ్రద్ధ తీసుకుంటున్నాడు. సుస్మితాసేన్‌కి జలుబు చేస్తే విలవిల్లాడిపోవడం సల్మాన్ వంతయింది. ఆమెకి జలుబు తగ్గి పూర్తిగా కోలుకునేంత వరకూ సల్మాన్ నిద్రే పట్టలేదట పాపం! అప్పుడప్పుడూ ఇది చూసి మూతి విరవడం (ఎందుకో?) మాత్రం కత్రీనా మరవలేదు. అది చూసి నవ్వుకోవడం సుస్మితా, సల్మాన్ మానలేదు. ఈ విషయాలన్నీ సుస్మితానే చెప్పిందిమరి!